ఆంధ్ర సేఫ్ కంపెనీ
(H U) విజయవాడ 1
బందరు రోడ్ - విజయవాడ-2
మెయిన్ రోడ్ బ్రాంచ్
ఇనుప పెట్టెలు, ఉక్కు బీరువాలు
ఆఫీసు ఫర్నిచర్ బాగా మెరుగులు దిద్దబడినవి
అనేక సంవత్సరముల అనుభవంతో
తయారుగా చేసి యివ్వబడును.
ఫోన్ నెం 1441
2002
నేడే సంప్రదించండి

Regd No M 1118

సంపుటం 49 సంచిక 123

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

శుక్రవారం 3 8-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

వైద్యరత్న
ఆయుర్వేద
మహాభృంగరాజ
తైలము
వెంట్రుకలనురాలనీయదు
తలబాధలన్నినివారించును

ఏది ఏమైనా సరే శ్రీశైలంప్రాజెక్టును ప్రభుత్వం నిర్మించితీరుతుంది

ఏవేకపంతులెవరూ మనలక్ష్యాన్ని అడ్డుకోలేరని ముఖ్యమంత్రి హామీ

పార్లమెంటు ఆంధ్ర సభ్యుల సమావేశంలో రాష్ట్ర సమస్యలపై శ్రీ సంజీవరెడ్డి వివరణ

నాగార్జునసాగర్‌ను జాతీయప్రాజెక్టుగా చేయాల్సిన ఆవశ్యకత; సీలేరు తగాదా పూర్వోత్తరాలు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 2:

ఏది ఏమైనా సరే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంమాత్రం శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు అమలుచేయడంలో ముందుకు వెళ్ళితీరగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ ఇంజనీర్ల ఇనిస్టిట్యూట్ భవనంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ పార్లమెంటుసభ్యుల సమావేశంలో ప్రకటించారు ఏ దృష్టితో చూసినా, విజ్ఞులైనవా రెవరూ దీనికి అభ్యంతరం చెప్పజాలరని అన్నారు నాగార్జునసాగర్ ప్రాజెక్టును జాతీయప్రాముఖ్యంకలదిగా పరిగణిస్తూ రాష్ట్రప్రభుత్వభారాన్ని తగ్గించాలనికూడా సూచించారు

ఎన్నికలయాక పార్లమెంటుఉభయ సభ్యులకు చెందిన ఆంధ్ర సభ్యుల సమావేశం జరగడం ఇదే ప్రథమం ముఖ్యమంత్రే దీనిని ఏర్పాటుచేశారు రాష్ట్ర సమస్యలను వారికి వివరించాలని తమ సమావేశంలోగలవుద్దేశం ప్రజారోగ్యశాఖ మంత్రి శ్రీ కె కాశిరెడ్డి, ఇతర మంత్రులు శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి, పళ్ళంరాజు, శివశంకరప్రసాద్, లక్ష్మీనరసయ్య, పి వి జి రాజు, అలపాటి వెంకట్రామయ్య, శ్రీమతి పద్మజాక్ష్మి ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు హాజరైనవారిలో ఇద్దరుమంత్రి పాటు, కేంద్ర విద్యామంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ యం. ఆర్ కృష్ణ, ఆంధ్ర కాంగ్రెస్ ప్రతినిధి కాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ రాయ్ ఇతర రాజకీయ పక్షాధిపతులు చీఫ్ ఇంజనీర్లు వచ్చారు

సమావేశ స్వభావం, లక్ష్యాలు, వివరిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఇలా అన్నారు

అమీరంతా ఈ సమావేశానికి వచ్చినందుకు చాలా సంతోషం తోటి రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను మీకు ఎరుక పరచి, బాగా అర్థంచేసుకోవటట్లు చెప్పి, వాటి పరిష్కారం రాష్ట్రానికి లాభదాయకంగా వుండేట్లు చూడడం ఈ సమావేశోద్దేశ్యం ఎవరికీ ఇబ్బందిలేకుండా చూడగలరని నా నమ్మకం భారత ప్రభుత్వానికి మీకు వివరంగా చెప్పగలిగేట్లు చేయడమే మా యీ ప్రయత్నం ఢిల్లీలోనివున్న అలక్ష్యంగా వుందని అనకు అయినా మన విజ్ఞాపనల బలంగా వుంటేట్లు చూసుకోవాలి అందుకే మన పార్లమెంటు సభ్యులకు పూర్తి వివరాలు అందజేయదలచాను

ఈమధ్యనే మనకు ఇతరరాష్ట్రాలకంటె ఎక్కువ పన్నులే వున్నాయి ఇతర రాష్ట్రాలలో మనలను పోల్చుకుంటే మనం బాగా ఎక్కువ పనులలో పనుకుబడి వున్నాం భారతి ఎమైక్యతి చాలా ముఖ్యమనే భావిస్తాను దాన్ని అందరూ ఈ విషయంలో ప్రోత్సహించాల్సిందే అయితే అది సమయంలో మనలను పీడిస్తూవున్న అత్యవసర సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలి వీటిలో కొన్ని స్వల్ప మైనవి కొన్ని పెద్దవి అర్థంచేసుకుంటే సరిగా పరిష్కారం అవుతాయి కాని గరద్వమకాదు ఈ స్వల్ప సమస్యలే రాష్ట్రాభివృద్ధికి అడ్డుకుంటు

(4 వ పేజీ చూడుడు)

ఏవయ్యా పైకి లు జాగర్తగా చూసుకోమని పోర్టు కడితిరి ఇప్పుడిట్లు చూసుకుంటూంటే జారిపోతున్న కాపీగ్లాసు కాస్తా ఎవరో పట్టుకుపోయారు.

ఏగ్ విమానాలకొనుగోలులో తుది నిర్ణయం భారత్ దే

అమెరికా అధ్యక్షుడు కెనెడీ అభిప్రాయం

ప్రతినిధివర్గం మాస్కోవెళ్ళకుండా అమెరికా ఆభరుక్షణంలో చేసిన ప్రయత్నం విఫలం

వాషింగ్టన్, ఆగస్టు 2:

మిగ్ విమానాల కొనుగోలు విషయంలో, సార్వభౌమత్వాధికారంగల భారతప్రభుత్వమే తుది నిర్ణయం చేయగలదని అమెరికా అధ్యక్షుడు కెనెడీ నిన్న జరిగిన పత్రికాగోష్ఠిలో అభిప్రాయపడ్డారు.

రష్యన్ మిగ్ విమానాలను భారత్ కొనుగోలుచేసే విషయంలో, భారతకు మిత్రరాజ్యమైన అమెరికాకు అభిప్రాయాలన్నిటి అంశాలను గురించిమాత్రమే తమ అభిప్రాయాలు చెప్పి తుది నిర్ణయం ప్రభుత్వానికి ప్రయత్నించారని శ్రీ కెనెడీ అన్నారు

ప్రధాని నెహ్రూ మిగ్ విమానాలను కొనుగోలు చేయకుండా మాడటంలో తమ అభిప్రాయాలు (వేరే ఏమైనా విజయము పొందినారా) అని ప్రశ్నించగా శ్రీ కెనెడీ యిలా అన్నారు

'అంతకాలం క్రితం శ్రీ నాగ్ వేర్ శ్రీ నెహ్రూతో మాటా డారు - కొన్ని వారాలక్రితం ఇటలీ మళ్ళీ మాటాడారు కనుక అతనితో రెండోసారి విమానాల కొనుగోలు విషయం ఆలోచించటానికి ఒక భారతిబృందం లండన్ వెళ్ళింది. మిగ్ విమానాల విషయం మాడటానికి ఒక భారతిబృందం మాస్కోకు వెళ్ళింది. సార్వభౌమత్వాధికారం గల భారతప్రభుత్వం తనకు కావాల్సిన తుది నిర్ణయం చేస్తుంది

ఇదిలా ఉండగా మిగ్ కొనుగోలు సంప్రతింపులను అడ్డుకోవటానికి అమెరికా చేసిన ఆలోచనం ప్రజల్నా సంబంధించి న్యూఢిల్లీ అభిప్రాయాల ద్వారా కొంత సమాచారం అందింది

మిగ్ కొనుగోలు సంప్రతింపులు భారతి ప్రభుత్వం పొందింది మన్నదని ఢిల్లీనుండి వస్తున్న వార్తలు తమకు చాలా ఆందోళన కలిగించాయనీ, ఇందులో ఇప్పుడు జరుగుతున్న భారతిపోయా రాజ్యాలపంచ సమావేశంలో విగ్రహాలు పాల్గొనేందుకు ఆమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ డీన్ రస్కు గారి అభిప్రాయాలను తెలియచేసినట్లు.

అందుకై శ్రీ డి కె నెహ్రూ ఢిల్లీకి తిరుగుప్రయాణం పంపుతూ మాస్కోకు ప్రతినిధిబృందాన్ని పంపటం కనీసంపోయా రాజ్యాల సంస్థ సమావేశం ముగిసేదాకా ఆగి యిదానికుని తొందరపడకుండా భారత మిత్రులైన అన్నట్టుల కెనెడీ, తదితరి అమెరికన్ ప్రభుత్వాధికారులు భారత్‌కు విరోధంగా ఎక్కువపోయాం పొందినటానికి చేసే ప్రయత్నాలను బలహీనపరచకుండా చూడమని శ్రీ డి. కె నెహ్రూ కోరారట

ఈ సంగతిని అందిన వెంటనే శ్రీ కెనెడీ అయన మిత్రులూ చేస్తున్న కృషిని చూడగలన్నానని, అయితే సహాయం జ్ఞాపకాలూ వేరుగా జరిగేవి మా గమ్యాన్ని ప్రతినిధిబృందాన్ని ప్రతిపాదించి అతనికి వాటి ప్రతిపాదించడం న్యాయంకాదనీ, అలాంటి ఎక్కుగడలు పొగుండవని భారత్ సమాధానం పంపించిన అభిప్రాయాలకు తావులేకుండా ప్రతినిధిబృందాన్ని ముందుగానే ప్రకటిస్తున్నట్లు, ఈ బృందపు నివేదిక అందినతరువాత తుది నిర్ణయం చేయబోతున్నట్లు భారత్ తెలియచేసిందట

భారతి సహాయ రాజ్యాల సంస్థలో తిరగబోటాను అమెరికా అడ్డగించిన తరువాతి భారత్ మిగ్ విమానాల కొనుగోలును నిర్ణయించినా అసలు సహాయపు అపాయిమెంటు సమయంలో అమెరికన్ కాంగ్రెస్ భారతి సహాయాన్ని దిగజార్చే ప్రమాదం ఉందని భావిస్తున్నారు

అమెరికన్ కాంగ్రెస్ అప్రాప్తిమే పన్నుపై ఓటు చేసినప్పుడు మిగ్ కొనుగోలు విషయంలో భారత్ తుది నిర్ణయం చేసుకోవాల్సిన అవసరంలేదు

అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ డీన్ రస్కు గారి అభిప్రాయాలను ఒక ఉన్నతాధికారి వ్యాఖ్యానించారు

ఘనా అధ్యక్షునిపై హత్యాప్రయత్నం: కారు దిగుతుండగా బాంబు ప్రయోగం

కొద్దిలో గండంతప్పిన ఉదంతం: ఒకబిడ్డ మృతి 56 మందికి తీవ్రగాయాలు: 26 గురి అరెస్టు

అక్రా, ఆగస్టు 2:

ఘనా అధ్యక్షుడు క్వామే న్క్రుమాను హత్యచేయటానికి జరిగిన ప్రయత్నం ఒకటి రాత్రి విఫలమయింది

ఉత్తరఘనాలోని ఒక గ్రామంలో ఆయన తమ కారు నుంచి దిగుతూండగా ఒక బాంబు వచ్చి సమీపంలో పడి పేలింది శ్రీ న్క్రుమాకు ఎటువంటి అపాయమూ కలుగలేదు. కాని దగ్గరలోవున్న ఒక బిడ్డ చనిపోయింది 56 గురు గాయపడ్డారు.

కారులో చాలామందికి తీవ్రమైన గాయాలయాయి అనుమానంపై ఒక పౌరుడిని పోలీసు వర్గం నిర్బంధించారు.

శ్రీ నక్రుమా 'అగ్రామంలో ఒక పోట తిను దర్శనంకోసం వేచివున్న బడిపిల్లలను పలకరించేందుకు కారు దిగి నప్పుడు ఈ సంఘటన జరిగింది అన్నట్టు ఆయన పరివారంలో నిజరక్షకులూ చాలా మంది గాయపడ్డారు

దేవుని వాహనం గల్లంతు

హైదరాబాద్, ఆగస్టు 2 కలకత్తరలో వేంకటేశుడున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి అశ్వవాహనం [ఇది డి విగ్రహం] అనుపిండడంలేగు ఎటో ఎత్తుకుపోయారు జూలై 29 నుంచి పోలీసులు దీనిని విడుదుమైనకుకుతున్నారు జాడ తెలిపినవారికి నూరు రూపాయిల బహుమానం మిస్తామని దేవాలయాధికారులు ప్రకటించారు

శ్రీలంకప్రభుత్వాన్నికూల్చేయడానికి ప్రతిపక్షాల ప్రయత్నం

ఎగువసభలో శ్రీమతి సిరిమావో

వెలడి: మద్దతునివ్వకపోతే ఎగువ సభ ఎత్తివేస్తామని విజ్ఞప్తి

కొలంబో, ఆగస్టు 2: తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రతిపక్షాలు విప్లవపద్ధతులను అవలంబిస్తున్నవని, కాని ప్రజలు తన ప్రభుత్వాన్ని పడగొట్టటాన్ని అనుమతించరని శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే గత రాత్రి చెప్పారు

గవర్నరు జనరల్ ప్రసంగానికి వ్యతిరేకత నెలకొనగా ప్రతిపాదించబడిన వ్యతిరేక తీర్మానం పై జరిగిన చర్చలో పార్లమెంటు ఎగువ సభలో మాట్లాడుతూ శ్రీమతి బండారనాయకే యింకా యిలా అన్నారు

శ్రీలంకలో ప్రజలు ప్రభుత్వానికి అధికారమిచ్చారు, పార్లమెంటు సభ్యులు యిక్కడ ముంగుకూడా ఆమె పదవిని పెడ్డుతు మద్దతు నివ్వకపోతే నా విశ్వాసం, పార్లమెంటు సభ్యులలో ఎవరికీ నా పట్ల లేదు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించేందుకు ప్రతిపక్షం ప్రయత్నిస్తున్నది కాని ప్రజలపట్ల పూర్తి భూతిలో పార్లమెంటు సభ్యులు ప్రతిపక్షాల ఎత్తుగడలకు లొంగకూడదు

లంక సమ సమాజ్ పార్టీ ప్రతినిధుల్లో చేసిన ప్రకటనలపట్ల దూరి ఆపార్టీ విప్లవంద్వారా ప్రభుత్వాన్ని పెర్పాటు చేయగలనట్లు కనపడుతుంది

ఏ విధి ప్రదర్శనకు పూనుకుంటే ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొన్నట్టు ఇయ్యకుండా ఆ

భారత ప్రభుత్వము

వర్క్స్, హౌసింగ్, సప్లయి మంత్రిత్వశాఖ (పునరావాసవిభాగం)

దండకారణ్య ప్రాజెక్టు, రీక్లమేషన్ అండ్ సెటిల్‌మెంట్, జయపూరు (కోరాపుట్-ఒరిస్సా)

భారతీయులు నుండియు, భారతీయులుగా వుంటూ పాకిస్తాన్‌నుండి ఇండియాలో స్థిరపడిపోవు ఉద్దేశ్యముతో వలసవచ్చినవారి నుండియు, నేపాల్, సిక్కిం దేశస్థులనుండియు లేక ఇండియా ఉంటుతో గడబోర్డుకు/ఫ్రెంచి వారి స్వాధీనములోనున్న ప్రాంతములోనిస్థితుల నుండియు ఈక్రింద తెలుపబడిన జాన్-గ్రాడెడ్ తాత్కాలిక ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇతర అర్హతలన్నియు సమానమైనప్పటికిన్నీ తూర్పుపాకిస్తాన్ కొండి కులకు, షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు ప్రత్యేకతి చూపబడును. ఈ ఉద్యోగము లన్నింటికి వయోపరిమితి 18 నుండి 25 యేండ్లవరకు వుండవలెను. షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు గరిష్టవయోపరిమితిలో 5 యేండ్లు సడలింపబడును. పాకిస్తాన్ కొండి కులకు 45 యేండ్లవరకు పెంచబడును. ప్రత్యేక సందర్భములలోనే తప్ప, ఇతరులకు వయోపరిమితిలో ఎట్టి సడలింపులు చూపబడవు. ప్రభుత్వోద్యోగులకు వయోపరిమితిలో ఎటి విధి ధికములు వుండవు. పాదాకారితిలోమీద లూ క్రిందిరోతిన వివరములు తెల్పుతూ వానితో కూడా సర్టిఫికేట్లకు, పెన్షనియర్లకు సభుళ్ళు తీసి అటెస్టు చేయించి, దరఖాస్తులు జతపరిచి, డైరెక్టర్ ఆఫ్ రీక్లమేషన్, దండకారణ్య ప్రాజెక్టు, జయపూర్ (కోరాపుట్ ఒరిస్సా) వారికి పంపవలెను.

1 దరఖాస్తు చేసిన ఉద్యోగము (2) అభ్యర్థి పేరు, అడ్రసు (3) పుట్టిన తేదీ (4) అర్హతలు—విద్యార్హతలు—పాంకితార్హతలు (5) లాగడ పని చేసిన అనుభవము - తీసికొన్న జీతము వివరములు తగ్గాలు (6) కులము/షెడ్యూల్డు కులము/తెగకు చెందినవారా (7) తూర్పుపాకిస్తాన్ కొండి కులం.

ప్రభుత్వోద్యోగులు తమ అధికారి ద్వారా దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీ 31-8-62. ఇంటర్వ్యూకు మరియు వెళ్ళుటకు పిలువబడిన అభ్యర్థులకు ఇంటర్వ్యూ జరుగు స్థలమునకు చెందిన దగ్గరి రేవుకును అభ్యర్థి పాధారణంగా నివసించు ప్రదేశమునకు లేక బయలుదేరు ప్రదేశమునకు చెందిన దగ్గరి రేవుకునుండి ఇదువైపుల రాకపోకలకు మూడవతరగతి రైలుఛార్జీలు మువ్వబడును. రైల్వే స్టేషనునుండి ఇంటర్వ్యూ ప్రదేశానికి అసలు బస్సుఛార్జీలు యివ్వబడును. మరియు బస్సుప్రయాణము 20 మైళ్ళకు పైగా చేసియున్నట్లయితే పదవుఛార్జీలు యివ్వబడును. తో క్రయాణార్థులు వెంటనే చెల్లించబడును. అట్లుజరుగని పక్షమున యింటర్వ్యూ తరువాత పొద్దుమైనకంటికిర్వరలో చెల్లించబడును. జీతాలతోడు పైజీవ్యకములు కిమ్మింటికి కేంద్రప్రభుత్వోద్యోగులకు ఇచ్చేటట్లు కరువుభత్యము ఇవ్వబడును. మరియు ప్రాజెక్టు యోరియా, ఉద్యోగముచేసే ప్రాంతము కనుసరించి, లేనిక జీతంలో 20% నుండి 30% వరకు ప్రాజెక్టు అలవెన్సు క్రింద చెల్లించబడును. ప్రస్తుతమునకు యీ ప్రదేశములు మధ్యప్రదేశ్‌లోని ఇపర్ జిల్లా, ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాలకూ పరిగణింపబడివున్నవి. అభ్యర్థులు ప్రాజెక్టుప్రాంతంలో ఎచ్చట పైనా ఉద్యోగంలో నియమింపబడవచ్చు.

ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజుల ద్వారా శిఫారసుపొందియున్న అభ్యర్థుల దరఖాస్తులు పరిశీలింపబడిన తర్వాత యీ ప్రకటన పనుసరించివచ్చిన దరఖాస్తులు ఆలోచింపబడును. జీతము రివిజన్ స్కేలు ప్రకారం వుండును. ఇచ్చబడు తెలిపియున్న ఖాళీలసంఖ్య సుమారు సంఖ్య మాత్రమే.

1 సలుగురు సూపర్‌వైజర్లు జీతం రూ 335-15-485 అర్హతలు—ముఖ్యమైనవి మెకానికల్ ఇంజనీరింగు లేక అగ్రికల్చర్‌లో డిగ్రీ లేక డిప్లామా మరియు అగ్రికల్చరల్ ఇంజనీరింగు ఒకప్రత్యేకగా వుండవలెను. హెవీ ట్రాక్టర్ ట్రాక్టర్లు, ఎర్త్‌మూవింగ్ ఎక్విప్‌మెంటు, డీజిల్ & పెట్రోల్ ట్రక్కులు, స్టేషనరీ ఇంజనులు మరియు మరమత్తులంగు, క్రమముగా పుంచుకొనుటలోను కనీసము మూడునుండి నాలుగుయేండ్లు ప్రాక్టికల్ అనుభవమువుండవలెను. 10 ఎండ్లకుపైన అనుభవంగలవారికి డిగ్రీ లేక డిప్లామా విషయమై సడలింపు లుండవలవు.

2 ఒక ఫార్మిమెన్ జీతం రూ250-10-290-15-380 అర్హతలుముఖ్యమైనవి: మెకానికల్ ఇంజనీరింగునందు లేక అగ్రికల్చర్ నందు డిగ్రీ లేక డిప్లామా అగ్రికల్చర్ ఇంజనీరింగు ఒకప్రత్యేకగా వుండవలెను. హెవీ ట్రాక్టర్ ట్రాక్టర్లు, ఎర్త్‌మూవింగ్ ఎక్విప్‌మెంటు, డీజిల్ మరియు పెట్రోల్ ట్రక్కులు, స్టేషనరీ ఇంజనులు పనుపుటయందు, మరమత్తులందు, మెయింటెనెన్సు నందు కనీసము 2 నుండి 3 యేండ్ల వరకు ప్రాక్టికల్ అనుభవము వుండవలెను. 10 యేండ్లు అంతకుపైబడిన అనుభవంగలవారికి డిగ్రీ లేక డిప్లామా విషయమై సడలింపు లుండగలవు.

3 అరుగురు మెకానిక్కులు జీతం రూ. 150-5-175-6-205 అర్హతలు ముఖ్యమైనవి: డీజిల్ మరియు పెట్రోల్ ఇంజనులలో ట్రేడ్స్‌మెన్ సర్టిఫికేట్/డిప్లామా వుండవలెను, హెవీ క్రేన్ ట్రాక్టర్లు, ఎర్త్‌మూవింగ్ ఎక్విప్‌మెంటు, డీజిల్ & పెట్రోల్ ట్రక్కులు, స్టేషనరీ ఇంజనులు మరమత్తులు, మెయింటెనెన్సు పనులందు కనీసము 5 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవమువుండవలెను 8 యేండ్లు అంతకుపైన అనుభవమున గలవారికి ట్రేడ్స్‌మెన్ సర్టిఫికేట్/డిప్లామా విషయమై సడలింపు చూపబడును.

4 పదిమంది జూనియర్ మెకానిక్కులు జీతము రూ 140-5-175 అర్హతలు ముఖ్యమైనవి డీజిల్ & పెట్రోల్ ఇంజనులలో ట్రేడ్స్‌మెన్ సర్టిఫికేట్/డిప్లామా మరియు హెవీ క్రేన్ ట్రాక్టర్లు, ఎర్త్‌మూవింగు ఎక్విప్‌మెంటు, డీజిల్ & పెట్రోల్ ట్రక్కులు, స్టేషనరీ ఇంజనులు మరమత్తులు, మెయింటెనెన్సులంగు కనీసం 2 నుండి 3 యేండ్ల ప్రాక్టికల్ అనుభవము వుండవలెను అయిదు యేండ్లు అంతకుపైన అనుభవముగలవారికి ట్రేడ్స్‌మెన్ సర్టిఫికేట్/డిప్లామా విషయమై సడలింపులు చూపబడును.

5 నలుగురు డ్రైవర్ మెకానిక్కులు జీతము రూ 110-3-131-4-155-ఇ బి-4-175-5-180 అర్హతలు (ఎ) హెవీ వెహికల్ డ్రైవింగు లైసెన్సు వుండవలెను (బి) హెవీ డీజిల్ & పెట్రోల్ తో నడిచే రవాణా ట్రక్కులు, అందులో సమానమైనబండ్లు యొక్క పెద్ద, చిన్న మరమత్తులు చేయుటలో కనీసము 3 నుండి 4 ఎండ్ల ప్రాక్టికల్ అనుభవము వుండవలెను (సి) తెలుగుస్థాయిలో విద్య.

6 ఇద్దరు వెల్డర్లు జీతం రూ 125-3-131-4-155 అర్హతలు ముఖ్యమైనవి: ఎలెక్ట్రికల్ మరియు గ్యాస్ వెల్డింగు పనులందు పేరుగల ఒకవర్క్ షాపులోగాని లేక పారిశ్రామిక సంస్థలోగాని కనీసము 3 యేండ్ల అనుభవము అధనఅర్హత తరువాయిలో విద్య.

7 ఇద్దరు కమ్మరం పనివారలు జీతము రూ 110-3-131 అర్హతలు ముఖ్యమైనవి: పేరుగల మరామత్తులు, ఉత్పత్తి చేయుట వర్క్ షాపు పనందు ఫోర్జింగు పాక్షలో కనీసము నాలుగు నుండి అయిదేండ్ల అనుభవంవుండవలెను.

8. పదిమంది ఎలెక్ట్రీషియనులు: జీతము రూ 125-3-131-4-155 అర్హతలు ముఖ్యమైనవి: ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు వర్క్ షాపులోగాని ఆటోమొబైల్ షాపులోగాని ఎలెక్ట్రీషియనుగా 3 యేండ్ల అనుభవమున్న, ట్రాక్టరు, ట్రక్కు వయరింగ్ పందు పూర్తిపరిజ్ఞానమున్న, పోరజ బ్యాటరీలు, ఆర్మేచర్ రీవైండింగు పగైరాలు చుందు పక్కవి నేర్పు వుండవలెను.

9 పదహారుమంది హెవీట్రక్ డ్రైవర్లు/మోటారు డ్రైవర్లు: జీతము రూ 110-3-131-4-139 / అర్హతలు ముఖ్యమైనవి: హెవీ వెహికల్స్ డ్రైవింగు లైసెన్సు పొందియున్నవారు గా వుంటూ, హెవీ వెహికల్స్, స్ప్రెడ్ మూడ్రక్కు పనుపుటలో కనీసము పదు యేండ్ల అనుభవము వుండవలెను.

10 నలభైనాలుగు ట్రాక్టర్ డ్రైవర్లు జీతము రూ 140-5-175 అర్హతలు ముఖ్యమైనవి, హెవీ ట్రాక్టర్ డ్రైవింగు లైసెన్సుగలవారు మరియు హెవీ ట్రాక్టర్ (ట్రాక్టరులు, ఎర్త్‌మూవింగు ఎక్విప్‌మెంటు యొక్క మెయింటెనెన్సు, పనిచేయుటయందు కనీసము 3 నుండి 4 యేండ్ల వరకు అనుభవమువుండవలెను, అదనపుఅర్హత మెట్రిక్యులేటుగావుండవలెను కానీతక్కువ అనుభవము గలవారు యితరవిధముల అర్హతలు కలిగియున్న యెడలజూనియర్ ట్రాక్టర్ ఆపరేటర్లుగా రు 110-3-131-4-139 జీతము స్కేలులో మొదట తీసికొనబడుదురు.

11 అరుగురు మెషిన్‌మెన్: జీతం స్కేలు రూ 175-6-205-7-240 అర్హతలు ముఖ్యమైనవి: ఏ వర్క్షాపులోనైనా కనీసము 4 నుండి 5 యేండ్లు లేథులు, మిల్లింగ్ లేక షేపింగు, లేక స్లైయింగు, లేక ప్రిసిషన్ గ్రైండింగు మెషీనులమీద పనిచేసి యుండవలెను అదనఅర్హత తరువాయిలో విద్య, ఎస్.ఎస్.సి స్కూలునందు గాని పాంకితక విద్య పొందియుండవలెను

12 అయిదుగురు క్లీనర్ అపరేటర్లు జీతము స్కేలు: రు 150-5-180 అర్హతలు ముఖ్యమైనవి: హెవీ మోటైలు క్లీనులను పడుపుటలో మూడు యేండ్ల అనుభవము అదనఅర్హత తరువాయిలో విద్య నేర్చియుండవలెను. ముఖ్యముగా మెట్రిక్యులేట్లు, క్లీనుల మెకానిజము తెలిసినవారికి ప్రాధాన్యము వుండును.

13 ఒక స్విచ్‌బోర్డు అపెండెంటు జీతము రు 110-3-131 అర్హతలు ముఖ్యమైనవి 440 వి ఇన్‌స్టలేషన్ పద్ద స్విచ్ బోర్డు అపెండెంటుగా 2 నుండి 3 యేండ్లు పనిచేసిన అనుభవము వుండవలెను లాగ్ షీట్ రాయుటకు తగుమైన విద్యజ్ఞానము వారుగానుండవలెను.

14. ఒక స్టాటిస్టికల్ గుమాస్తా: జీతము రు. 130-5-160-8-200-ఇబి-8-256-ఇబి-8-280-10-300 అర్హతలు ముఖ్యమైనవి: (ఎ) గుర్తింపబడిన యూనివర్సిటీ డిగ్రీ (బి) కనీసము రెండునుండి మూడు యేండ్లు స్టాటిస్టికల్ పనులయందు అనుభవం

15 ముగ్గురు స్టెనోటైపిస్టులు: జీతం స్కేలు రు 110-3-131-4-155-ఇబి-4-175-5-180 మరియు రు 20 స్పెషల్ జీతము. అర్హతలు ముఖ్యమైనవి: (ఎ) మెట్రిక్ లేక దానికి సమానము (బి) షార్టుహాండ్‌లో నిమిషమునకు 80 పదముల వేగమున్న, టైప్‌రైటింగులో నిమిషమునకు 40 పదముల వేగమున్న కలిగియుండవలెను

DA-1000(15)/62

క్రీడాప్రపంచం

మలయా పర్యటన:

మలక్కాలో భారత్ హాకీజట్టుకు 5-0 విజయం

ఆదివారం జరిగే తొలి టెస్టుకు శుభసూచన

మలక్కా, ఆగస్టు 2

మలయాలో పర్యటిస్తున్న భారత హాకీజట్టు నిన్న మలక్కాలో జరిగిన ఫెడరేషన్ ఆఫ్ మలయా సదరన్ యూనియన్ జట్టును (5-0) గోలులతో ఓడించింది

మలయా భారత దేశాలమధ్య తొలి హాకీ టెస్ట్‌మ్యాచ్ ఆదివారం కౌలాలంపూర్‌లో ప్రారంభం కానున్నది గనుక యీ విజయం చాలా శుభసూచకంగా భావించవచ్చును

జూలై 30 న సింగపూర్ పై (1-0) తో గెలుపు పొందించినట్టులో ఒక్కమార్పు మాత్రం చేసి సెంటర్ హాఫ్ స్థానంలో శ్రీ హరనజిత్ సింగ్ ను తీసుకున్నది. ముఖ్యాంతర సమయానికి భారతజట్టు రెండుగోలుల ఆధిక్యతను సాధించింది. బలే పిరికి విజయలక్ష్మి యింకా గోలులతో కాబట్టి వున్నది. చేతికిచిక్కి కి పెనాల్టీ కార్నర్ అవకాశాలలో ఒక్కటిమాత్రం గోల్ గా మార్చుకోగలిగాను మలయా జట్టులోని గోల్ కీపర్ ప్రత్యేక ప్రదర్శనలు నందుకున్నారు. నిజానికి భారతీయులు బాగా పైచేయిగా వున్నప్పుడు ధైర్యంతో ఆడక ఎక్కువ గోలుల కాపు చేశారు. రెండు కేలలుంది యీ మ్యాచిని తిలకించారు ఉభయవర్గాల జట్లలోని వేస్తు యిని

భారత్: లక్ష్మణ్ పియారీ, శర్మా, జీత్ ముఖ్, బల్‌జిందర్, సింగ్, నిమల్, మోహన్, గురుబక్స్, జోగిందర్ ఎర్మన్.

మలయా: కౌసుమల్ అర్షిప్పిన అనందరాజా, మణ్ముఖ్ జాఫిన్ కాలాంగ్యా, మెహర్ పసీ, కాయిజెక్, బభిపతి, కోలిరంగమ్, అలీచమా, ఇబ్రాహీమ్ అరప్పిన్, కొదిక్ బౌనూరియా

కాపైన దుమరేర్ సింగ్ కి గోలులు సాధించగా మిగిలినవి రెండూ మోహన్ సింగ్ చూరగొన్నారు

ఈ బృందం ఆగస్టు 12 న జకర్తాకు వెళ్ళారు

ఆసియా క్రీడాకారులకు అంతర్జాతీయ గ్రామం

జకార్తా, ఆగస్టు 2: ఆసియా క్రీడోత్సవములలో పాల్గొనే అథగాండ్రకు వసతి కొరకు జకార్తాలోని రూపొందింపబడుచున్న "అంతర్జాతీయపల్లె"కు యిక్కడ ఆగస్టు 8 న తేదీనుండి ప్రారంభిస్తారు

ఐర్లాండ్ జట్టు 167 పరుగులకు పాక్ జవాబు

4 వికెట్లకు 36 మాత్రం

డబ్లిన్, ఆగస్టు 2: పాక్ క్రికెట్ పర్యటన జట్టు పాల్గొంటోన్న జరుగుతున్న ఐర్లాండ్ టెస్టులో ఆట ప్రారంభించి నిన్న 167 పరుగులకు తొలి ఇన్నింగ్స్ ముగించింది. అమె 6 49 మీటర్ల దూరం దూసింది

ముఖర్జియా ఓటమి

బాక్సింగ్ (న్యూజెర్సీ), ఆగస్టు 1 పలభైఅరు గేములపేరు సుందరమైన పోటాటంతర్వాత భారత టెన్నిస్ ఆటగాడు కె డిక్ ముఖర్జీయా యిక్కడ జరుగుతున్న "తేజస్ కప్" టెన్నిస్ పురుషుల సింగిల్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో బిలాండ్‌లో ఓడిపోయారు జపాన్‌కు చెందిన అకే న్యూ యార్క్ ఆటగాడు ముఖర్జీయాను (23-24), (6-1) (7 5) గేములతో జయించాడు

జకార్తాకు వెళ్లే గుట్‌బాల్ జట్టు

2 వ తేదీన పేర్లు ప్రకటన

హైదరాబాద్ ఆగస్టు 1 జకార్తకు వెళ్లే భారత్ ఫుట్ బాల్ జట్టును 2 వ తేదీ పుదయం ప్రకటిస్తామని తెలుపబడింది. మొత్తం 20 మంది ఆటగాండ్రు శ్రీ ఎస్ ఏ రహీంకుద్దూస్ శిక్షణ పొందారు. ప్రైవేట్ కూ చీలు పూర్తియై పోయాయి:

శ్రీ పతి రామచంద్రరావు మృతి

రాజమండ్రి, జూలై 30 — రాజమండ్రి వాస్తవ్యులు శ్రీ పతి రామచంద్రరావు (71) నిన్న పాయంత్రం స్వర్గస్థులైనారు. భార్య, కొడుకు కుమార్తెలు, 8 మంది కుమార్తెలు మిగిలినారు. (స్వ వి)

గుడ్డి చెవిటి మూగ వాళ్ల సహాయ సమాజం

మంత్రి శ్రీ పి. వి నరసింహారావుచే ప్రారంభం

కరంగల్, జూలై 24 గుడ్డి, చెవిటి మూగవాళ్ల సహాయ సమాజానికి రాష్ట్ర వ్యాయామశాఖ మంత్రి శ్రీ పి వి నరసింహారావు మొన్న పొయంత్రం ప్రారంభోత్సవం చేశారు. ఈ పండుగ్రంగా మహాత్మాగాంధి స్మారక అనుపత్రి ఆవరణలో జరిగిన సభకు శ్రీ పి నర్సింగరావు (ఎం ఎల్ సి) అధ్యక్షత వహించి అతిథులకు స్వాగతం చెప్పారు

మంత్రి శ్రీ పి వి నరసింహారావు మాట్లాడుతూ, ప్రభుత్వ పోషణలో గాక స్థానికవైద్యుల ప్రజాసంస్థల సహకార పోషణలో యీసంస్థ స్థాపించబడినదన్నారు. చాలామంది గ్రామాలలో నివసించడానికి యిష్టపడనందున సమ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లుగాని కొంపౌండర్లుగాని లేకుండుటలేదు, ప్రతి డాక్టరు తమకేంద్రాలలో కొంతకాలం పాటు పని చేయాలనే నిబంధనను ప్రభుత్వం తీసుకొన్నదన్నారు

డా॥ ఎం ఎ అరీ ఆదాయాలు నిర్వహణను గతివారు డా॥ టి ఎన్ మూర్తి నడపవలసినదిగా తీర్మానించారు. (స్వ వి)

ఉరవకొండ రాయచోటి తాలూకాల్లో క్షామం

ప్రజలు వలసపోయే దుస్థితి : కరువు పనులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఉరవకొండ, ఆగస్టు 2: ఉరవకొండ తాలూకాలోను, కడప జిల్లా రాయచోటి తాలూకాలోను గత 4 కూడా సాలుగా వర్షాభావంతల్ల ముంగారి పంటలు పడలేదు. బావులో నీళ్లు యింకిపోయి త్రాగుటకు నీరు దొరకక, నిత్య పాలు పడనందున పనులు లేనందున తిండిగింజలు లేక మూలజనము వలస పోయే దుస్థితిలో వున్నారు

కరువుపనులు ప్రారంభించుట ద్వారాను, చౌకధాన్యం దుకాణాలు ఏర్పాటు చేయటం ద్వారాను సత్వర సహాయం కల్పించవలసిందిగా ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

రాయచోటితాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు తాలూకాలో కరువు పరిస్థితిని వివరిస్తూ యిలా త్రాస్తున్నారు

"ఇప్పటికి 4 సూపాలు గడిచినా యీ ప్రాంతంలో పాలాలు పదును అగుటకు చాలినంతవర్షం పడలేదు కొలుకులు పాలాలకు చాలినవర్షం ఎప్పుడు దుక్కులకు చాలినవర్షం ఎప్పుడు పడు నా అని ఆశతో ఎదురు చూస్తున్నారు ఈ ప్రాంతంలో ప్రధానమైన ఆహారపుపంట సజ్జ, వాణిజ్యపుపంట వేరుశనగ నిత్యం చల్లడం యిప్పటికికూడా కాలేదు. ఇక మీద వర్షాలు పడినప్పటికి ఈ పైర్లు పెట్టడానికి ఏమీ ఆస్కారంలేదు. బావుల ఆధారంతో అక్కడక్కడా అరుదుగా సాగించిన జొన్న, రాగి పంటకాపైకు కూడా భూమి చల్లబడ్డందున పడ దెబ్బకు వాడిపోవున్నవి. కొద్ది పాటి వర్షాలు పడినప్పటికి రైతులు తమ కొన్న పరికరాలు పెరిగి తుదిరిపోయి నందున యింక పొలాలు పల కొని పశువుల మేతగా వుపయోగించుకోవలసినట్లున్నది. ఈ ప్రాంతంలో యిలాగా యీయూడుపంటలు నాశనం చేయుటకు అదను తప్పిపోయింది

అదనపు వర్షాలు పడినప్పటికీ కొరుతూత్రం పొగయ్యే యీ మెట్ట ప్రాంతం ముంగారువాలు లేని దొంగ చెరి పైర్లు పాడుకొనందున రైతులను ఆహారధాన్యాలుకొని, పైకర్చులకు పైకంగాని చేతికివచ్చు ఆధారంలేదు ఏ డాదంతా తిండికి సంపాదించుకొనుటకు దారిలేని దిక్కుతో తక్కదిగులుపడుచున్నారు ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయిలు ఎలా దారియా అని ఆలోచన పడుచున్నారు పైరు పశువులతో కలకలలాడవలసిన, 50 మైళ్ల విస్తీర్ణంగల యీ ప్రాంతం ఎటుచూచినా నిక్కపడి ఎడారిగా కన్పిస్తున్నది. చేతినిండుగా పనులు లేక, ఉన్నవారు అప్పులవ్యక్తి రైతులు దిక్కుతోచని స్థితిలో వున్నారు

రైతుల స్థితి యిట్లుండగా కూలి జనం గతి మరింత ఘోరముగా వుంది ఉన్న పూర్లలో పనిపాటలు లేక పట్టణాల కెగబడుచున్నారు చాలా పల్లెలలో త్రాగునీటి బావులలో నీరు యింకిపోయినది. లోగా పెద్ద కరువుకు లోతు చేయించిన యీ బావులు పూడికలు తీయించినను నీరు లేక మరింత లోతు తవ్వించినగాని మంచినీరు దొరకని స్థితి నిర్వహించింది జనులు వలస బాటు పాలో వలలో నున్నారు

చేయుటకు పనిలేక, తిండికి గింజలు లేక, త్రాగుటకు నీరులేక దురవస్థలో నున్న యీ ప్రాంతపు ప్రజానీకమును ఆదుకొనుటకు ప్రభుత్వం తక్షణమే పూనుకొని బలయుక్తమని ప్రార్థించుచున్నాము, అందువలన నిర్ధిష్టం చేయబడిన శిక్షణల పెద్దచెర్వు, గాలిపేడు ఫిర్కాలోని కుమారతి ప్రాజెక్టు గంగవేరు ప్రాజెక్టు మున్నగు జలాధారములు నిర్మించుట, అవసరమైనచోట్ల రహదారులు నిర్మించుట పశువుల మేత కొరకు అమ్మిలం చేసి ఏర్పాటు చేయగోరు చున్నాము. హైలెట్ స్కీమును కూడా చేయక అమలు జరిపి పొదుపు నుండి రక్షించవలసిందిగా అర్థిస్తున్నాము త్రాగు నీటివసతికి బావులు లేని చోట్ల తవ్వించుట, ఉన్నచోట లోతుగా తవ్వించుట వంటివి చేయగోరు చున్నాము"

ఉరవకొండ తాలూకా

తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్ వెంకటరమణప్ప, కార్యదర్శులు, రాయంపల్లి పంచాయతీ అధ్యక్షుడు, ఉరవకొండ పంచాయతీ సభ్యులు యిద్దరూ తాలూకాలోని కరువు పరిస్థితినిగూర్చి యిలా త్రాస్తున్నారు:

"వర్షాభావంవల్ల యీ సంవత్సరం కూడా యింతవరకు ముంగారి పంటలు కూడా పండలేదు. అక్కడక్కడ పంటలు వేరుశనగ మొలకెత్తినతోడనే తెల్లకుళ్లకు, వర్షాభావంవల్లను పూర్తిగా ఎండిపోవుచున్నవి తాలూకాలో అంతట త్రాగునీటి ఎద్దడివల్ల ప్రజలు బాగా యిబ్బందులు పడుచున్నారు. వెంటనే వర్షముపడినా పంటలు పండుటానికి చిన్న, మధ్యతరగతి రైతులదగ్గర పంటలపుగింజలుకూడా లేవు. బావులు 4 ఎండ్లనుండి కరువులో బాధ పడుచున్న యీ తాలూకా రైతులస్థితి చాలా దారుణముగా వున్నది. ప్రభుత్వం వెంటనే రైతులకు వివిధరకములైన అప్పులు యివ్వాలని పంటలు సవ్యముగా చేయాలని కోరుచున్నాము. చౌకధరల దుకాణాలకు జొన్నలు, పప్పులు, కొర్రలు మొదలగు ధాన్యాల నిరిపిగా సప్లయి చేయవలెనని కోరుచున్నాము"

ఆంధ్రా యూనివర్సిటీ:

బి. ఎ ఆనర్స్, ఎం. ఎ. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, ఆగస్టు 2 గత ఏప్రిల్ లో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు జరిపిన బి ఎ ఆనర్స్, ఎం ఎ డిగ్రీపరీక్షలలో క్రింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు:

బి ఏ (ఆనర్స్)

(ఓల్డ్ రెగ్యులేషన్స్)

పార్ట్-II బ్రాంచి-III

ప్రథమశ్రేణి: లేదు

ద్వితీయ శ్రేణి 884 మరియు 885

తృతీయ శ్రేణి 881 మరియు 882.

ఎం. ఏ (ఫైనల్)

బ్రాంచి 111

ప్రథమశ్రేణి లేదు

ద్వితీయ శ్రేణి 29 31 32 35 36 37 38 39 40 42 43 46 50 52 558.

తృతీయ శ్రేణి 580 83 84 41 45 47 48 49 51 మరియు 555.

ఆకాశవాణి

శనివారం, ఆగస్టు 4

హైదరాబాదు (ఎ)

(405 4 మీటర్లు)

ఉ॥ 6 30 సుప్రభాత 6 35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీతశిక్షణ (విజయవాడనుండి రిలే) 7 30 విజయవాడవలె 8-15 హిందీ 8-30 వృంద గానము

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12 10 మాధ్యమిక పాఠశాలలకు 12 30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితాజాలి (విజయవాడనుండిరిలే) 1-30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే) 2-00 వి వలె 2 10 ఉ వా 2 20 విదల 2 30 వాతావరణ సూచన. 3 30 బాలవందమను పిల్లల కార్యక్రమము

సా॥ 6-00 సాయంత్ర ప్రకటనలు 6-05 ప్రాంతీయ 6-15 వరకు ఉర్దూలో కార్యక్రమము 7-15 హిందీలో కార్యక్రమము 7 25 క్రీడల ఉత్తరాలకు జవాబులు 7-30 ప్రసంగము (విజయవాడనుండి రిలే) 7-40 ప్రాథమిక సంగీతం 8-00 ఉర్దూ ప్రసంగము 8-10 విరామ సంగీతం 8-15 ఆంగ్ల ప్రసంగం 8 25 విరామసంగీతం 8 30 రేడియో ప్రసంగము 8-40 విరామసంగీతము 8 45 చెప్పుకోతగ్గ వార్తలు 9-15 ఉ వా 9 30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 ప్రసారసమాప్తి.

హైదరాబాదు (బి)

(60 12 మీటర్లు)

ఉ॥ 6 30 ఎ వలె

(49 02 మీటర్లు)

6 ఎ వలె

(42 02 మీటర్లు)

మ॥ 11.40 ఎ వలె 12 10 మాధ్యమిక పాఠశాలలకు 12 30 ఎ వలె 2 షేక్ హుస్సేన్ పాటలు: కార్యక్రమ వివరణ సూచన 8-30 ఎ వలె

(60,12 మీటర్లు)

సా॥ 6 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 8 వాద్య కదంబం 8 15 ఎ వలె 9-15 బహుళాకార దర్శనం రూపకం 9-30 ఎ వలె 11 ప్రసారసమాప్తి

విజయవాడ

(857 1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తిరంజని దేవీస్తుతి 6 55 ప్రసారతరంగిణి 7-15 సంగీతశిక్షణ 7-30 ఎన్ మూర్తు మీనాక్షి 8-15 హిందీ వా

మ॥ 11 30 లలిత సంగీతం 11 40 మాధ్యమిక పాఠశాలలకు శ్రీకృష్ణరాయబారము: జానపద 12 40 మాతే వేద సుమారి 12 30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదునుండిరిలే) 1-00 వనితా వాణి స్త్రీలకార్యక్రమము 1 30 రేడియో కళాశాల: బిళ్వదిజ్ఞాలయాటకు 2-00 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము 3-00 వాతావరణ సూచన

సా॥ 6 00 సాయంత్ర ప్రకటనలు 6-05 వా వా 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 హిందీ సాహిత్య పరిచయం ప్రసంగము కాకాలేమగిరిరావు 7-40 ఫిల్మ్ సంగీతం 8-00 ఎన్ మూర్తు లక్ష్మీ 8 30 (ఢిల్లీ నుండి రిలే) 8-40 ఎస్ రాజేశ్వరరావు 8 45 హైదరాబాదు కలె 9-15 జానపద (హైదరాబాద్ నుండి రిలే) 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 ప్రసార సమాప్తి

మద్రాస్ (ఎ)

(416 7 మీటర్లు)

6-45 మంగళ గానం, 6-50 భక్తి పాడలి గళ, 7-00 వద్యగోష్ఠి, 7-10 కేటి కార్యక్రమ వివరణ, 7 30 పెంపొందే వైద్యశాస్త్ర భాగవతర్, 7-45 రేడియో శ్రేయిదిమలర్, 8 00 మధురగీతం

మ॥ 1-00 కదంబం, 1-30 గానమంజరి, 1-40 హిం. వా 1-50 గీతమంజరి, 2 00 తం. వా. 2-10 వరయిలియుంగళం నీలయవిద్యాంశలు, 2-30 రంగనాథుని వరదరాజన్, 3 00 వాతావరణసూచన

సా॥ 5-30 టి ఎస్ వాసుదేవన్, 6-05 ప్రాంతీయ శ్రేయిదిగల్, 6 15 గ్రామస్థులకు (తిరుచ్చినుండిరిలే) 7-15 వ వా 7-50 ముదిగొండాన్ ఆర్ వి రాజేశ్వరి, 8-00 ఎస్ వీర, 8-30 ఢిల్లీ నుండి రిలే) 8 40 వాద్య సంగీతం, 8-45 వాద్యగోష్ఠి, 9-00 ద్వారం వెంకటస్వామినాయుడు వరయిలిన్ 9-30 అఖిలభారత సంగీతకార్యక్రమం, 11-00 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

(211 8, 60 98 మీటర్లు)

ఉ॥ 6-45 (ఎ) వలె 7-15 సుప్రభాతం: సంస్కృత కార్యక్రమము 7-30 (ఎ) వలె 7-45 (ఎ) వలె

(211 8, 49 80 మీటర్లు)

మ॥ 1 (ఎ) వలె 1 40 గీతమంజరి 2 మధురగీతం 2 10 ముత్తుకుమియల్ పిల్లల కార్యక్రమము 6 ఆంగ్లంలో కార్యక్రమం

(211 8, 60 98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 సాయంత్ర ప్రకటనలు 6-05 (ఎ) వలె 6-15 కార్యక్రమ వివరణ 6 20 వి ఎన్ గణపతి కాంట్రాక్టర్ 7-15 సంగీతమాల 7 30 (తిరుచ్చినుండి రిలే) 8 (ఎ) వలె 8 30 బల్లియాన్ మురుగూరి 9 15 ఆంగ్లంలో కార్యక్రమం 9-25 వాద్య సంగీతం 9 30 పాశ్చాత్య సంగీతం 11 ప్రసార సమాప్తి.

విజయనగరం తాలూకాలో గ్రామాధికార్లబర్తరఫ్ ఉదంతం

న్యాయవిచారణ జరిపించాలని కోరుతూ రాష్ట్ర

ప్రజల్ని సంప్రదించిన మీదటే గోవా విలీనం

కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవయ్య హామీ

త్వరలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ

పాండిచ్చేరి, ఆగస్టు 1 గోవాను భారతదేశ ఫ్రెంచ్ సామ్రాజ్యపు మిగిలిన ఏకైక ప్రదేశంగా విలీనంచేసే సమస్య తగిన సమయంలో పరిశీలించబడుతుందని ఈ సమస్యపై తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయటానికి గోవా ప్రజలకు తగిన అవకాశం యివ్వబడుతుందని నేడు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి సంజీవయ్య పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ చెప్పారు.

8 రోజుల గోవా పర్యటనను పూర్తి చేశాక బార్డెజ్‌గామాలో పత్రికా గోష్ఠి సల్పుతూ వారు తమ ప్రసంగాన్ని కొంకణీలో కాకుండా మరాఠీలో ఆనడం అపరాధమేనని కోరుతూ నిన్న, పోమవారం బహిరంగసభల్లో జరిగిన ప్రదర్శనలకు తామంతా ప్రాముఖ్యత యివ్వటంలేదని గోవాలో అందరికీ అర్థమయ్యే భాష కొంకణి కాబట్టి ఆ భాషలోకి అనువదించటమే సబబని అన్నారు.

గోవా కాంగ్రెస్ పక్షాల మధ్య విభేదాలు నిర్ధారణంగూర్చి ఒకరు ప్రశ్నించగా జవాబిస్తూ వారు గోవా ప్రజలకు వారి ప్రాచీన సాంప్రదాయాలు, అలవాట్లు, సంస్కృతి తెలుస్తాయని హామీ కలిగేలా మధ్యవర్తిత్వాన్ని ప్రవేశపెట్టటం ప్రయోజనకరమౌతుందని ఈ సమస్యను కూడా నిశితంగా పరిశీలించి గోవా ప్రజల అభిప్రాయాన్ని వ్యక్తపరిచినట్లు చెప్పారు.

కంచాయతీతదితర ఎన్నికలవాయిదా ప్రకటనను గూర్చి అడిగిన వార్తల విషయమై కూడా మాటాడుతూ ప్రకటించబడిన కార్యక్రమం ప్రకారం తగిన ఏర్పాట్లు చేయబడితే వాటిని వాయిదా వేయవలసిన అవసరంలేదని ఆల్ హక్ సంఘం అభిప్రాయం కావిస్తే వాయిదా కోరదని వారు చెప్పారు. ప్రత్యేక పరిస్థితులకైతే అవసరమైతే ఆ ఎన్నికలను కొద్దిగా జాలు వాయిదా వేయవచ్చునని వారు చెప్పారు.

గోవాను, గోవా ప్రజలను వారు మెచ్చుకున్నారు.

పత్రికాగోష్ఠి పూర్తయ్యాక వారు గ్రామీణుల బందులో పాలొన్నారు. వారికి సుమారు 400 మంది కార్మికులు ఘనంగా ఆహ్వానించారు.

తర్వాత వారు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, శ్రీ కె కె షా తో కలిసి బార్డెజ్‌గామాలోనుండి బాంబాయికి బయలుదేరారు. డబోలీమ్ విమానాశ్రయంలో వారికి ఘనమైన వీడ్కోలివ్వబడింది.

పంచాయతీ ఎన్నికలు

శ్రీ సంజీవయ్య హామీ

గోవా, డామన్ డయ్యూలో త్వరగా పంచాయతీలు, పురపాలక సంఘాలు, ప్రాంతీయ సభలకు ఎన్నికలు అతిత్వరలో జరుపబడతాయని నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ డి సంజీవయ్య గోవా నేత హామీనిచ్చారు.

ఇటీవల 35 మైళ్ళదూరంలోవున్న పాండాపట్టణంలో పర్యటనం జరుపబడింది. మర్మగోవాలో పెక్కు చోట్ల ప్రజలు వారికి ఘనమాలలు సమర్పించారు. జయజయధ్వానాలు చేశారు. పాండాపులోకి వారు ప్రవేశించగానే టపాకాయలను పేల్చారు. స్త్రీలు వారికి హారతిపట్టారు. పదుట తిలకం దిద్దారు.

పత్రికలతోనూ అగ్రతుని కాకు మెల్లగా ఆడిటోరియమ్‌లో ప్రవేశించింది. అసంఖ్యాకులుగా వచ్చివున్న ప్రజలు హర్షధ్వానాలతో వారిని ఆహ్వానించారు. శ్రీ సంజీవయ్య ముకళిత హస్తాలతో వాటిని స్వీకరించారు.

వారు తమ ప్రసంగంలో గోవా ప్రజల మనసు ఆకర్షించేలా అర్థంచేసుకున్నామని ప్రాంతీయ, భాషా తత్వాలకు అతీతులై గోవా పురోగమనానికి కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు.

ఈ ప్రాంతాలలో యువజన కాంగ్రెస్ మహిళామండలి సేవాదళ్ వారిజన సంక్షేమ విభాగాలు ఏర్పాటు చేయబడతాయని ప్రజలు వాటిలో అధిక సంఖ్యలో చేరి జాతీయ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని వారు కోరారు.

ఆధునిక పద్ధతులలో ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేయవలసిందిగా వారు రైతులను కోరారు. రైతులు తమ భూములను పెంచుకోవటానికి ఋణ సౌకర్యం కలిగిస్తామని వారు చెప్పారు.

ఆయన కలెక్టరేట్ పోస్టాఫీసుకు చెందిన బంగ్లాలో భారత రాష్ట్రపతి 858 క్రింద కేసు నమోదు చేసుకోబడి దర్యాప్తు జరుగుతున్నది.

కాశీవాడ డివిజన్ యూనియన్ తాలూకా 4 వ తరగతి పోస్టుమెన్ లంకె యూనియన్ అధ్యక్షుడు శ్రీ సి కె రావు అక్రమతత్వ నమోదైనదై పోలీసుదర్యాప్తు నిరసనను తెలియజేస్తూ ఈ సంఘటన విషయమై దర్యాప్తు జరిపించవలసిందిగాను యిలాంటి బాధల నుండి పోస్టల్ ఉద్యోగులను రక్షించవలసిందిగాను పోస్టల్ సూపరింటెండెంట్ట, పోస్టుమాస్టర్ జనరల్‌కు విజ్ఞప్తిచేస్తూనూ తీర్మానాలు చేశారు.

పంజాబ్‌లో ధాన్యం వర్తకుల సమ్మె

విక్రయచట్టంలోని అంశాలకు నిరసన

చండీగఢ్, జూలై 30 ఆయా ప్రాంతాలలో ధాన్యపు కర్తకులు, ఆ వ్యాపారంతో సంబంధం వున్నవారు నిరవధికమైన సమ్మెను ప్రారంభించటంతో నేడు పంజాబ్ రాష్ట్రంలోని 80 ధాన్యపు బజారులో వ్యాపారం స్తంభించిపోయిందని లూధియానాలోని పంజాబ్ ఆహారధాన్య వర్తకుల సంఘం కార్యనిర్వాహకులకి వార్తలు వచ్చాయి.

ఇటీవల రాష్ట్రంలో ప్రవేశపెట్టబడిన వ్యవసాయోత్పత్తి వర్తకుల విక్రయ చట్టంలోని అనుచితమయిన అంశాలపట్ల నిరసనగా సమ్మె చేయవలసిందిగా సంఘం నిన్న ఆహారధాన్యకర్తకులను ఆదేశించింది.

నేడు ధాన్యపుబజార్లు మూసివేయబడిన ముఖ్యమైన కేంద్రాలలో అమృతసర్, లుధియానా, జాగ్రాన్, మూగా, ఖన్నా, భటిండా, ఘుర్, పసంపున్నాయి.

ఈ సమ్మెను నడిపిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయమంత్రి ప్రతికూల పక్షాలపై ఆరోపణ చేశారు.

సమ్మెదార్లు న్యాయమైన కోర్కెలను అంగీకరించి అందుకు ప్రతికూలంగా వున్న అంశాలను చట్టంలోనుండితొలగించటానికి రాష్ట్రప్రభుత్వం సుముఖంగానే వున్నదని కాని వారికోర్కెలేవో ఇంతవరకు ప్రభుత్వానికి చేరలేదని వారు పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

కానిసేబుల్‌పై దౌర్జన్యం

పోస్టల్ బంగ్లాకు అరెస్టు

(స్వకీయ విలేఖరి)

కాశీబాడ, ఆగస్టు 2 డ్యూటీలోవున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ అకారణంగా పోస్టాఫీసులో బంధించబడి దుర్భాషలాడబడి అరోపణపై గత సాయంత్రం నిర్బంధంలోకి తీసుకోబడిన పోస్టల్ పెయిల్ బంగ్లాకు ఆప్పారావుపేట జామీనుపై వెంటనే విడుదల చేశారు.

ఆయన కలెక్టరేట్ పోస్టాఫీసుకు చెందిన బంగ్లాకు భారత శిక్షాస్మృతి 858 క్రింద కేసు నమోదు చేసుకోబడి దర్యాప్తు జరుగుతున్నది.

కాశీబాడ డివిజన్ యూనియన్ తాలూకా 4 వ తరగతి పోస్టుమెన్ లంకె యూనియన్ అధ్యక్షుడు శ్రీ సి కె రావు అక్రమతత్వ నమోదైనదై పోలీసుదర్యాప్తు నిరసనను తెలియజేస్తూ ఈ సంఘటన విషయమై దర్యాప్తు జరిపించవలసిందిగాను యిలాంటి బాధల నుండి పోస్టల్ ఉద్యోగులను రక్షించవలసిందిగాను పోస్టల్ సూపరింటెండెంట్ట, పోస్టుమాస్టర్ జనరల్‌కు విజ్ఞప్తిచేస్తూనూ తీర్మానాలు చేశారు.

మోటారుజట్ల నిర్బంధ భీమా

అధికారసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 28 ప్రజలకెట్టి నష్టం కలిగించకుండా మోటారు బండ్ల నిర్బంధ భీమా విషయంలో వివిధ ప్రతిపాదనలను పరిశీలించి సిఫారసులు చేయటానికి భారతప్రభుత్వం ఒక అధికార సంఘాన్ని నియమించింది.

ప్రస్తుతం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు పరిశీలించి తగిన సిఫారసులు చేయవలసియున్నది నివేదిక ఈనెలాఖరు నాటికి సమర్పించబడుతుందని ఆశిస్తున్నారు.

భద్రాచలం బ్లాకులో మహిళాభ్యున్నతి కృషి

భద్రాచలం జూలై 31 భద్రాచలం గ్రామపంచాయతీ బాలుముఖ్య సేవికా శ్రీమతి అరి రాజ్యలక్ష్మి ఆమె అనుచరులు తాయారమ్మ, పెర్లిపాకలో మహిళా మండలిని ఏర్పాటు చేశారు. శ్రీమతి ఇంటిపార్వతి మహిళామండలి అధ్యక్షురాలుగను, శ్రీమతి పామిరి సరస్వతి కార్యదర్శిగను, మరో 25 మంది సభ్యులుగాను ఎన్నుకోబడినారు.

ఈ మండలికి సుమారు రు 6 వేల ఖర్చుతో 8 ఉపాకుట్టు మిషన్, ఒక ఎంబ్రాయిడరీ మిషనులను సప్లయిచేసి, శిక్షణ పొందిన ఒక కుటుంబ మాదిగా చేతి గ్రామస్త్రీలకు ఏర్పాటు శిక్షణ యిస్తారు.

ప్రతిసంవత్సరం ఈ కేంద్రం నుండి కుటుంబాలకు యింటి ముఖ్యగ్రామాలకు మారుస్తుంటారు (స్వ వి)



దక్షిణ ఇల్లినాయిస్ యూనివర్సిటీ (అమెరికా)లో నాటకాచార్యులు డా॥ ఆర్చిబాల్డ్ మెక్లియాడ్ మద్రాసు నాట్య సంఘంవారు నిర్వహించే నాటక తరగతులలో బోధించేందుకు వచ్చారు చిత్రంలో (ఎడమనుండి) డా॥ మెక్లియాడ్ ఆయన భార్య కూతురు, కూతురు స్నేహితురాలును చూడవచ్చు

వెనుకబడ్డప్రాంతాల నిర్ణయం పద్ధతి

ప్రణాళికా సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 1 దేశంలో వెనుకబడిన ప్రాంతాలను గుర్తించే "సూచికలను రూపొందించాల్సిన అవసరాన్ని ప్రణాళికా సంఘం నేడు పరిశీలించింది. ఈ సూచికలు గణాంక శాస్త్రవేత్తలు వుపయోగించే కొలతబద్దలు.

ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వాలు కొన్ని ప్రాంతాలు వెనుకబడినవిగా పేర్కొంటూ వున్నాయి తమకు తెలిసిన విషయాలు, తమ నిర్ణయం ఆధారంగా ఈ పేర్కొనడం జరుగుతున్నది.

ఈ సమావేశ ఫలితంగా వెనుకబడిన ప్రాంతాల పేర్కొనడానికి మరింత ఖచ్చితమైన పరీక్షలు, క్రమపద్ధతిలో పరిశీలన, పరిశోధన నిర్వహించారు దీర్ఘకాలపు అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిపేందుకుగాను అటువంటి సూచికలను నిర్వచించడం చాలా అవసరమని నేటి సమావేశంలో అభిప్రాయపడ్డారు సంపదలు, శ్రమశక్తి జనాభా, భౌతిక లక్షణాలు, భౌగోళికాలు ఆయా ప్రాంతాల అర్హతలను పేర్కొనే పాటిని అభివృద్ధి చేస్తారు అటి ప్రాంతాలు కొన్ని సందర్భాలలో రాష్ట్రాల పరిధులను దాటిపోవచ్చు కూడాను.

సమావేశంలో ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ నందా, సభ్యులు శ్రీ కృష్ణమాచారి పాల్గొన్నారు

అవలాపురం కాలేజి వ్యవహారాలు

పాలకవర్గ పక్షాలమధ్య 'రాజీ' అమలు సమస్య

(స్వకీయ విలేఖరి)

అమలాపురం జూలై 30 విశ్వవిద్యాలయ ఉపాధ్యాయిని సమక్షంలో 28-6-62 న శ్రీ పడింపలి రామభద్రరాజుగారు, శ్రీ కె వి వి రామకృష్ణ మధ్య కుదిరిన, ఆ తరువాత యూనివర్సిటీ సిండికేట్ చే ఆమోదింపబడిన 'రాజీ' తదితర విషయాలను పరిశీలించేందుకు స్థానిక ఎస్ కె వి ఆర్ కళాశాల పాలకవర్గము నిన్న సాయంత్రం సమావేశమైంది సమావేశానికి పాలకవర్గం ఉపాధ్యాయుడు శ్రీ నేదునూరి శ్రీరామమూర్తి అధ్యక్షతవహించారు విశ్వవిద్యాలయ ప్రతినిధులు యిద్దరు జీవితి పర్యంతి సభ్యులు పడింపల్లి మంగాయమ్మ (80 ఏండ్లు వయస్సు) గారతో హాజరైనారు పక్షాలంతా సమావేశానికి హాజరయ్యారు

విశ్వవిద్యాలయ ఉపాధ్యాయిని సమక్షంలో తుదుర్చుకున్న రాజీ అమలు విషయమై శ్రీ పడింపల్లి రామభద్రరాజు శ్రీ కె వి వి రామకృష్ణ మధ్య విభేదాలేర్పడ్డాయని తెలుస్తున్నది రాజీప్రకారం అమలాపురం జిల్లా సెషన్సు కోర్టులో శ్రీ పడింపల్లి రామభద్రరాజు, ఆయన తుద్దుతదాసులచేతి, శ్రీ జి వి రామేశంచేతి దాఖలు చేయబడిన దావాలు, దాఖలు చేయబడి పెండింగ్‌లోవున్న దావా లన్నీ వెంటనే ఉపసంహరించుకోబడాలి శ్రీ జి వి రామేశం సెలవుమీద పోవాలి కాని దావాలేవీ ఇంతవరకు ఉపసంహరించుకోబడలేదు ఒక సెలవయి వారి రామేశం సెలవుపెట్టకోలేగు అంటే గాకుండా సిండికేటు అదేశానుసారం కొత్త ప్రిన్సిపాల్‌ను నియమించేందుకు పాలకవర్గము దర్యాప్తు తీసుకోకుండా కేసూ కోర్టు దావాల క్రింద మే జి వి రామేశం ఇంజక్షన్ ఉత్తర్వుల గాందారు

కోర్టులోని దావాలన్నీ ఉపసంహరించుకోబడనిదే, శ్రీ రామేశం సెలవుపై పోవాలి రాజీలోని యితర షరతులను అమలుజరిపే సమస్యేలేదని శ్రీ కె వి వి రామకృష్ణ వాదించారు సర్వ ధర్మసమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ పాలకవర్గం తీర్మానాన్ని ఆమోదించి కాలేజి యాజమాన్యాన్ని యూనివర్సిటికి అప్పగించేందుకు జనరల్ బాడీ మీటింగ్ ఆమోదించేవరకు దావాల వుపసంహారణ, రామేశం సెలవుపై పోవడం వాయిదా వేయబడుతవని శ్రీ రామభద్రరాజు ఆయన అనుచరులు వాదించారు

ఈ వాదన రాటీకరణలకు విరుద్ధమైనందున, "కోర్టులో పెండింగ్‌లో వున్న దావాలన్నీ ఉపసంహరించుకోబడిన తరువాతే కళాశాల పేరెంట్ మెంటున జనరల్ బాడీ వారు యూనివర్సిటికి అప్పగిస్తాం" అని శ్రీ కె వి వి రామకృష్ణ తీర్మానాన్ని ప్రతిపాదించారు

తీవ్ర చర్చానంతరం శ్రీ రామకృష్ణ ప్రతిపాదించిన తీర్మానం అధ్యక్షుడి క్యాస్టింగ్ వోటుతో ఆమోదించారు

ఈ ఓటింగ్‌లో తటస్థంగా వుండవలసిన విశ్వవిద్యాలయ ప్రతినిధులిద్దరు ఒకపక్షం వైపు తిరిగి శ్రీ రామభద్రరాజుకు అనుకూలంగా ఓటుచేశారు

గౌరవ సభ్యుడు శ్రీ జి వి సి రామచంద్రరావు రాజీనామా అంగీకరించే విషయాన్ని, అయనపై మరో కరిని కోరుతూ తీర్మానాన్ని వాయిదా వేశారు. సమావేశం వాయిదా పడింది

మేజిస్ట్రేటు ఇంటి చోరీ

మార్కాపురంలో పత్తాలేని దొంగతనాలు

మార్కాపురం, ఆగస్టు 1: స్థానిక జుడీషియల్ కెండిడేటరగతి మేజిస్ట్రేటు శ్రీ పి యల్ సుబ్బయ్య ఇంట్లో గత రాత్రి దొంగలుపడి సుమారు రు 4 వేల విలువగల బంగారు వగలను, కొన్ని దుస్తులను ఎత్తుకపోయారు

మిద్దెపైనున్న పెలుతురుకిటికీ ఊచలు వంచి చిన్న ఇటికల కట్టడమును తీసి అందులోనుంచి అట్టువామీదకు దిగి ఒకమనిషి మోయలేని పెద్ద పెట్టెలను, ఇంకా కొన్ని చిన్న పెట్టెలను పెరటి వాకిట తీసుకువెళ్ళి సామ్యుతీసుకొని భాళీపెట్టెలు బయటపారవేసి పోయారు మేజిస్ట్రేటుగారి ఇంట దొంగతనమా! అని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు స్థానికపోలీసు సబ్-ఇన్‌స్పెక్టరయిల్లు అదే కాంపౌండులో మేజిస్ట్రేటుఇంటి పక్కనే వుంది

పోలీసుసేవన్ సమీపంలో నేవున్న స్థానిక పంచాయతీ అధ్యక్షులవియింట ఇటీవల ఒక బంగారుగొలుసు దొంగిలించబడి ది ఇంతకు ముందు రాత్రి సెంట్రల్ బ్యాంకు డైరెక్టరు శ్రీ బిలంగా రెడ్డి సుబ్బారెడ్డి ఇంట చోరీజరిగింది పోలీసులు ఎంతప్రయత్నించినా దొంగలు ఎక్కా తేలడంలేదు పత్తాలేని యీ దొంగతనాలకు ప్రజలు భయభ్రాంతులగుచున్నారు (స్వ వి)

భీమవరం బస్‌స్టాండు విస్తారీకరణకు సహకార్పు

ఆర్.టి.సి. సంకల్పంపై 80 పంచాయతీల ప్రయాణికుల సంఘాల నిరసన

(స్వకీయ విలేఖరి)

భీమవరం ఆగస్టు 2 భీమవరంలో ప్రస్తుతమున్న బస్సుస్టాండును విస్తరించేందుకు గ్రామానికి కూర్చుడానికి ఆర్ టి సి అధికారులు ఆలోచిస్తున్నారని తెలిసి, ఈ తాలూకాలలో సి 80 పంచాయతీలు, రాజకీయ, వాణిజ్య ప్రయాణికుల, జర్నలిస్టుల సంఘాలు బస్సుస్టాండు మార్పు ప్రతిపాదనను నిరసిస్తూ తీర్మానాలు చేశాయి బస్సుస్టాండు మార్చబడితే, అది టవునుకు చాలాదూర మవుతుందని, కొత్త ప్రయాణం చేయ వలసిన ప్రయాణికుడు హడావుడి 2 ఫార్లాంగ్‌లకంటె ఖర్చు చేయవలసివస్తుందని యీ ఖర్చు ప్రయాణీకుడు భరించజాలదని పైపంఘాలు, పంచాయతీలు అందోళనను వెలిబుచ్చాయని కూడా తెలిసింది

ఆర్ టి సి బస్సులతో కాటు పెన్నేటు యాజమాన్యములోని బస్సులను కూడా నడుపుకునేందుకు అనుమతించాలని, బోటేపల్ల ప్రయాణికులకు సుర్యాదభాగం, బస్సులు వేళలకు సరిగా రావడం జరుగుతుందని కొన్ని సంస్థలు ప్రతిపాదనలు సూచించాయి

భూమిశిస్తును పెంచుటకు బిలు ని ప్రతిపాదించడం, ఆర్ టి సి బస్సులు సరైన వేళలకు రాకపోవడంవల్ల ప్రజలు పడుతున్న కష్టాలను ప్రభుత్వానికి తెల్పుతూ, ప్రజాప్రభుత్వము ప్రజలకు చెడుగు పుట్టించేదిగా వుండరాదంటూ మరొక తీర్మానం చేయబడినది

మద్రాసు, ఆగస్టు 1 తిరుచునాపల్లి, మధురై, కొయంబతూరు, టాంజోరు, జిల్లాలలో డియం కే అల్లర్లలో అరెస్టు అయినవారి కేసులను త్వరితగతిగా విచారించేటందుకుగాను ప్రత్యేక మాజిస్ట్రేటులను నియమించాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించుకున్నది ఈ విషయాన్ని మంత్రి శ్రీ వెంకట్రామన్ కాపలపరిషత్‌లో చెప్పడం జరిగింది

పోలీసు సేవన్‌పై రాళ్లవర్షం

అహ్మదాబాద్‌లో 3 గురు పోలీసులకు గాయాలు

అహ్మదాబాద్ ఆగస్టు 1: గత రాత్రి యిక్కడ పహపూర్ పోలీసు చౌకీపై కొందరు రాళ్లు విసిరి దుమ్ము గా పోలీసులు గాయపడ్డారు.

జూలై 30 న రేపిన ఆందోళన వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా జరిపిన ప్రదర్శనలు రేపిన సందర్భంలో స్థానిక 'బంకు' దగ్గర రాళ్లు విసరబడిన విషయమై ప్రశ్నించేందుకు గతిపాయంత్రం ఆ ప్రాంతానికి ఒక రిని పోలీసులు స్టేషనుకు తీసుకవెళ్ళారు. నిరసన ప్రదర్శనలు జరిపిన మరుసటి మహా గుజరాత్ జనతా పరిషత్ నాయకులు కొందరు పోలీసు చౌకీకివెళ్లారు. ప్రశ్నల అనంతరం పోలీసులు తమ తీసుకపోయిన వ్యక్తిని విడిచిపెట్టారు

తిరిగివారి అర్ధరాత్రివేళ పోలీసు చౌకీపై కొంతమంది గుంపు రాళ్ళు విసిరగ అదనపు పోలీసుబలం రంగానికి రప్పించి రివాల్వరు వెళ్లిపోయారు, రాళ్లు విసిరిన గుంపులోని యిద్దరిని నిర్బంధంలోకి తీసుకున్నట్లు తెలుస్తున్నది

100 బేళ్ళ ప్రత్తి దగ్ధం

మద్రాస్, ఆగస్టు 1 బి పలయాపాయలు ఖరీదుచేసే 100 బేళ్ళ ప్రత్తి గత రాత్రి తిండివాయిల్పేట యార్డులోని ఒక వేగనకు నిప్పంటుకుని కాలిపోయినట్లు తెలుస్తున్నది ఒక కిలింగ్ కూలీ ఈ వేగన్ కాలిపోతుండగా చూసి వెంటనే అధికారులకు తెలియబరిచాడు అయితే అగ్నిమాపకదళాలు వచ్చేసరికి బేళ్లు కాలిపోయాయి. నిప్పంటుకోడానికి గల కారణం అన్వేషిస్తున్నారు

చిత్తూరుజిల్లా కేంద్రం తిరుపతికి మార్పు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 1 చిత్తూరు జిల్లా ప్రధాన కార్యస్థానాన్ని తిరుపతికి మార్చవలసిందని తిరుపతి పురపాలక సంఘం తీర్మానించింది దని, పురపాలక సంఘాలు తీర్మానించినంతే మాత్రాన ప్రధాన కార్యస్థానాలు మార్చబడవని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తంబూరు బాలకృష్ణయ్య జి ఎన్ పట్టాభిరెడ్డి, అయ్యవాడి ప్రశ్నకు సమాధానంగా ఇవ్వాళ శాసనసభలో చెప్పారు సభాపతి శ్రీ బి సుబ్బారెడ్డి చెప్పారు

హరిజనులకు ఇల్లు కట్టుకునేందుకు లక్షలు వృధాచేయడంకన్న స్థలాలే యిస్తే సరిపోతుందని అనుకుంటున్నామని ముఖ్యమంత్రి అవ్వాళ శాసనసభలో చెప్పారు శ్రీ జాగిరెడ్డిగారు ఈమధ్య కొన్ని ఇళ్ళు పడిపోయినాయని తీవ్రంగా విమర్శించారు విమర్శించారని అందువల్ల పాకలు వేసుకునేందుకు స్థలాలు ఇవ్వవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శ్రీ నీలం సూర్యప్రకాశరావు ప్రశ్నకు బదులుగా చెప్పారు తిరుగు తిక్కట్ల ధరవాళ్ళే ఇళ్లు వెయ్యిరూపాయలు వేసేదాంట్లో కంట్రాక్టర్లు కొంత కొట్టేస్తారని మరీ కొంపలు కట్టేదానికన్నా గట్టిగావున్న పాకలు వేసుకునేందుకు స్థలాలిస్తామని కేంద్ర ప్రభుత్వ పుస్తకాలు నిర్ణయమైన నిర్ణయంజరిగిందని ముఖ్యమంత్రి అన్నారు

గాల్వాన్ లోయలోకి గూర్ఖాల వినియోగం

పెకింగ్ ఆరోపణపై నేపాల్ ఖండన

ఖట్మాండు, జూలై 31 గాల్వన్ లోయలో గూర్ఖా సైనికులను భారత ప్రభుత్వం వినియోగించిందని, నేపాల్‌తో చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, పెకింగ్ రేడియో చేసిన ఆరోపణను నేపాల్ విదేశాంగమంత్రి శ్రీ ఆర్ కె పాండేను ఖండించారు

"భారతదేశం నేపాల్‌తో చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించలేదు భారతదేశానికి తగినవారే నేపాల్ తలమీద్ద దలచలేదు ఆ రెండుదేశాలు తమ వ్యవహారాలు తామే చూసుకోవాలని నేపాల్ కోరింది" అని శ్రీ పాండే విలేఖరులతో చెప్పారు

శ్రీ పాండే అభిప్రాయాన్ని విపరిస్తూ విదేశాంశాఖ ప్రతినిధి ఒకరు ఇలా అన్నారు,

"నేపాల్‌తో చేసుకున్న ఒప్పందాన్ని బట్టి భారతదేశం నేపాలీ గూర్ఖాలను హిందువులైన విరాయుధులైన సుంపులైన, నేపాల్‌కు వ్యతిరేకంగాను, ప్రయోగించరాదు ఈమూడు మినహా, తతిమా సందర్భాలలో ఏ విధంగానైనా పరదేశీయులకు తన ఇచ్ఛప్రకారం విరంగా నేపాల్‌ను సంప్రతించకుండా చేపాడుకోవచ్చు"

బడిపిల్లలతో వెళ్లేట్రక్కు లోయలో బోల్తా

4 గురు బాలికల మృతి 21 మందికి గాయాలు

ఛండీగఢ్, ఆగస్టు 1 57 మంది పాఠశాల బాలికలను తీసుకునివస్తున్న ఒక ట్రక్కు శిమ్లా పుదయం సిమా కొండలో ఖాందఘాట్ - కైల్ రోడ్డుపై నున్న సూర్యపూల్ మీద లోయలో కొట్టుకొట్టటంతో 4 గురు బాలికలు మరణించారు, 21 మంది గాయపడ్డారు వారిలో 4 గురు తీవ్రంగా గాయపడ్డారు గాయపడ్డవారిలో ఒక ఉపాధ్యాయిని, ఒక శిశువు ఉన్నారు

పంజాబ్‌లోని వివిధ పాఠశాలలకు చెందిన ఈ విద్యార్థినులు కైల్ సిమా పంథాలో ఒక విశ్రాంతి శిబిరంలో కాలక్షేపంచేసి తిరుగు ప్రయాణంలో ఖాందఘాట్ క్వాల్ స్టేషనుకు బస్సులో వుండగా ఈ ప్రమాదం సంభవించింది

గాయపడవారిని సిమ్లా ఆస్పత్రిలో చేర్చారు తీవ్రగాయాలు తగిలినవారి పరిస్థితి ప్రమాదస్థితిని దాటినట్టు వైద్యులు తెల్పారు

మౌంట్ రోడ్‌లోని 6 దారుల సౌకర్యం

6 లక్షల 15 వేలు ఖర్చు

మద్రాస్, ఆగస్టు 1 మౌంట్‌రోడ్‌లో పాటికపై పనిచేసే విద్యుత్ సంకేతాలు గల అరుమూర్గాల దారి పొడవునా ప్రజలు అలవాటుపడిపోయిన తిరువాతి అక్కడ ఇప్పుడున్న పోలీసు వారిలో చాలామందిని తొలగించవచ్చునని నీ ఇదివంతో సౌకర్యకరమైన ఏర్పాటనీ మంత్రి శ్రీ వెంక ట్రామన్ కాపల పరిషత్‌లో చెప్పారు

ప్రపంచవ్యాప్తంగా అమలులో వున్న ఈ మాదిరి రహదారి ఏర్పాటు పొగుపుదాయకం కాగలదని రద్దీని సుళువుగా నిభాయించగల సౌకర్యమే పని కాబట్టి ముంత ఈ మార్పుకై అయినప్పుడు 6 లక్షల 14 వేల 8 వందలని చెప్పడం జరిగింది ఇందులో 5 లక్షల 45 వేల మౌంట్‌రోడ్‌ను వెడల్పు చేయడానికి, రూ 8600 దానిపై సంకేతాలను తెలిపే గీతలు గీయడానికి, రంగులు వేయడానికి తతిమ్మా 66 వేల రూపాయలు విద్యుత్ సంకేతాల యంత్రాంగానికి ఖర్చు అయింది అని వెంక్ట్రామన్ చెప్పారు

కావలెను

పెట్రోల్ లోపు వెన్న 8-35 సంగీత రు 70 కిలోలు 3 బాటా వెనిజంటు కావాలి "వాణిజ్యపథి" హైదరాబాదు 1, రు 2MO పంపి భారం యాల్పొందారి.

అడ్వాన్సు పొందండి

300 600 రు 1200 లూ॥ తిరువెంకటాలు 1 కేజ 2 లూ॥ వాచ్చున్ తిరోలా, కెండు యేండ్ల తిరిగిచ్చించ వడ్డితిపై పొందండి.

SUJATA (Pri) LTD, Cutab Road DELHI

కావలెను

అనేక రంగులగల సాగవెన ప్లాస్టిక్ బొంగరములకు పరిమాణం మేరకు సరకట్టుగల సేల్స్ రేజర్లకు పూర్తి జిల్లాడిస్ట్రిబ్యూటర్లు కావలెను వివరములకు Oriental Corporation Gupta House, 2nd Marine St Bombay 2

డాక్టర్ వృత్తి చేయండి!



విశ్రాంతి కాలంలో ఇంటిలో పోస్టుగ్రాడ్యుయేట్ ద్వారా హోమియోపతి అర్హతని గవర్నమెంటు అనుమతి కాలేజిద్వారా డిప్లొమా పొందండి

ప్రాస్పెక్టస్ ఉచితం వెంటనే వ్రాయండి

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM) JULLUNDUR CITY

ఋణము పొందండి

రు 250 నుండి రు 10 000 స్వంత పూచీలేకుండ పెళ్ళి, వ్యాపారం, ఇల్లు, కార్లు, స్కూటర్ కొనగోలుకు సులభ సెలవరివాయిదాలలో చెల్లించేపద్ధతిలో ఋణము పొందండి ప్రాస్పెక్టసు ఇంగ్లీషు లేక హిందీలో వేజ్ వ్రాయండి ఉచితముగా పంపబడును

KUBER FINANCE (P)LTD, (K 54) AMRITSAR 5

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

నీటిపనులకు టెండర్లు

కాలము పొడిగింపు విషయమై

దిగువ తెలుపబడిన పనులకు టెండర్లు అందుకొను చివరి తేదీని 31-7-62 నుండి 31-8-62 వరకు పొడిగించబడినది

1 కపిడ్ (గేబిట్ కెల్రోవిన్‌ప్లాంటు
2 తక్కువట్టము సర్వీసు రిజర్వాయరు
3 సక్షి బావి
4 పంప్ హౌసు

టెండరు పేటలు ఈనెల 30 వారు టెండరు పెడ్యూల్లకు సివిల్ ఇంజనీరు, టి టి దేవస్థానము, తిరుపతివారినుండి పొందవచ్చును (సం) పి అన్నారావు తిరుపతి, 26-7-62 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

నోటీసు

ది నేషనల్ బ్రిక్ వర్క్సునందు భాగస్వాములు గావుంటూ నెం 345/11, పూనమల్లి హైరోడ్, అమింజీకరై, మద్రాసునందు వ్యాపారం చేయుచుండే శ్రీ పి సూర్యనారాయణ (నెం 178 గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు-1) కు పార్టనర్‌షిప్ తక్కువ అప్పులమీద ధనము తీసికొనుటకు గాని లేక ఖరదుమీద క్రెడిట్ తాకట్టు పెట్టుటకుగాని ఏ విధమైన హక్కులు గాని లేక అధికారంగాని లేదనియు, ఎవరైన సదరు వ్యక్తితో ఎట్టి లావాదేవీలు జరిపినను, లేక అప్పుగా ధనం ఇచ్చినను అట్టి ఇచ్చిన పురుషుడు-లేక స్త్రీ తమ స్వంత బాధ్యత పై యివ్వవలసినదియు, సదరు శ్రీ పి సూర్యనారాయణ చేసే ఋణములకు తాము ఖరదు గాని లేక ఇతరభాగస్తులకు గాని ఎట్టి బాధ్యతలు లేవనియు యీ ప్రకటన ద్వారా అందరికి తెలియపర్చడమైనది.

భాగస్థులు { యార్లగడ్డ లక్ష్మయ్య, యార్లగడ్డ అబ్బాయమ్మ, దగ

గంటల పంచాంగం

శ్రీశుభకృత్సామవత్సరం శ్రావణ శు॥ తదియ 1962 సం॥ ఆగస్టు 3 శుక్రవారం శు॥ తదియ రా 11 18 పూర్వాషాఢ శె 5 33, వర్జ్యం ప 11-41 ల 1 28 శు॥

శుభ చవితి ఆగస్టు 4 శనివారం శ చవితి రా 1-41॥ ఉత్తరషాఢ పూర్తి, వర్జ్యం లే 1-39 ల 8 27 శు॥

ఆంధ్రపత్రిక

ఒరుసేయని యువరింపిన
పరపర యుపకారము తన మనంబున కగు దా
పొరుబంధ పని పేయుటకి
కరణాయణము పరమధర్మపథముల్ సెల్లన్ వ్యా
(మహాభారతము)

శ్రీశుభకృత్నామసంవత్సరం శ్రావణ శు॥ తదియ శుక్రవారం

గ్రామసీమలో వైద్యుల సేవ

గ్రామీణ ప్రాంతాలలో వైద్యసౌకర్యాలు నెలకూర్చడం ఎంత కష్టంగావుందో వైద్యులను నియమించడం అంతకన్నా కష్టంగావుంది ఈ కష్టాలను చాటడానికి ఇప్పుడు రెండు ప్రణాళికల దీర్ఘకాలంలో ఎన్నో ఆలోచనలు జరిగాయి కాని ఏ ఒక్కటీ సఫలమైనట్టు కన్పించదు అంటే, గ్రామాలు వైద్య సౌకర్యాల విషయంలో, ప్రణాళికలు ప్రారంభం కాకముందు ఎక్కడ వున్నాయో ఇప్పుడూ అక్కడే వున్నాయన్న మాట

కాని ఆలోచనలకు మాత్రం ఏమీ కొదవ లేదు వైద్య విద్యార్థులు గ్రామాలకు పోయి సేవచేసివస్తేనేగాని పట్టాలిచ్చవ్వ కూడదని కొందరు సూచిస్తున్నారు, కొందరు ప్రతి డాక్టరు విధిగా గ్రామాలలో సేవజేయాలని, అందుకు ఒక పథకం అవసరమని అంటున్నారు ఇంకా కొందరు గ్రామాలలో మందుల డబ్బాలు పెడితే సరిపోతుందంటున్నారు ఈఅంటున్నవారిలో అనధికారులేగాక అధికారులు కూడావున్నారు అయితే, వారు అంటున్న ఈ మాటలను ఎందుకు ఆచరణలో పెట్టరో మాత్రం అర్థంకావడం లేదు.

అందువల్ల ఇప్పుడు కేంద్ర ఆరోగ్యమంత్రిణి శ్రీమతి సుశీలా నయ్యర్ ఇటువంటి పథకాన్నే ఇంకోదాన్ని ఆలోచించారంటే అదికూడా మాటల పథకమే గాని, ఇంకోటి కాదని అందరికీ ఎటువంటికష్టమూ లేకుండా స్పష్టంగా అర్థం అవుతుంది అందుకు రెండు ముఖ్య కారణాలువున్నాయి అయితే ఇందులో కొన్ని పూర్వం వీరికన్నా కూడా పెద్దలు అని అమలు జరపలేకపోయినవి వున్నాయి ఈసూచనలలో కొన్నిపూర్తిగా నిష్ప్రయోజనాలు, అర్థరహితాలుకూడా

ప్రభుత్వం సర్వీసులోవున్న డాక్టర్లు పోయి గ్రామాలలో సేవజేయనిపక్షంలో వారిని "ఎమిగ్రేషన్సీ బార్" దాటకుండా చెయ్యాలని వీరు చేసిన సూచనలలో ఒకటి ఇది అన్నిందాలా అర్థం లేనిది ప్రభుత్వం క్రింద ఉద్యోగం చేసున్న డాక్టరు ఆ ప్రభుత్వం ఆ తర్జీ ఎక్కడికక పంపిస్తే అక్కడికి పోతాడు గ్రామాలలో వైద్యశాలలు పెట్టి అక్కడ పని చెయ్యమంటే అక్కడే చేస్తాడు. ఈ డాక్టరు ప్రైవేటుడాక్టరు కాదు. అందువల్ల ఎక్కడపని చెయ్యడము, చెయ్యకపోవడమూ అతని ఇష్టంలోవుండవు అట్లాగాక ఒక చోట ఉద్యోగంచేసూ కూడా పల్లెకుపోయి సేవచేసి రావాలంటే అది వేరే విషయం ఇది పౌరుడుగా అతనికి వున్న హక్కులకు, బాధ్యతలకు సంబంధించిన విషయం ఆపనిని అతడు చెయ్యవచ్చు, చెయ్యకపోవచ్చు కాని నిర్బంధమనేది ఎప్పుడూ చెడ్డదే

గ్రామాలలో వైద్యులకొరత తీరాలంటే ప్రభుత్వం వేరే పథకం వెయ్యాలి గ్రామాలలో వైద్యశాలలు పెట్టేవారికి ఆర్థికంగా తగు ప్రోత్సాహం కల్పిస్తామని చెప్పాలి అంతేగాక వ్యవసాయ విస్తరణ కేంద్రాలలాగానే, ఆరోగ్యవిస్తరణ కేంద్రాలను, వైద్యవిస్తరణ కార్యక్రమాలను ఆలోచించి అమలు జరిపాలి అంతేగాని నిర్బంధపు పద్ధతులను అనుసరించి లాభం లేదు

2 ఏళ్లకు శ్రీశైలం అమలు కావాలి; తర్వాత అసాధ్యం

(1 వ పేజీ తరువాయి

న్నాయి"

"మనకు ప్రధాన సమస్యలు నీటి వనరులు, విద్యుచ్ఛక్తి తక్కువగతి మీకు తెలిసినదే దిగ్బంధాలు విషయంలో మనం ఇతర రాష్ట్రాలన్నిటికంటే కొనకబడివున్నాం అస్సాం మినహా అందుకనే ఎగువనీలేరు అమలు జరిపించాలని ఆందోళన చేస్తున్నాం 1959లో ఒరిస్సా ముఖ్యమంత్రితో నేను ఒప్పందము చేసుకున్నప్పుడు కూడ తెలుపు అంతకు ముందటి ఒప్పందం ద్వారా మనకు లభించేహక్కులు పోతున్నాయని కానివిగ్రహచ్ఛక్తి కలగిన ఒప్పందాలలో నీటిని జలాలలో మన హక్కులు వదలివేయడానికి అంగీకరించాను ఇందుకు ప్రతిఫలంగా ఒరిస్సా ఈ ప్రాజెక్టును అమోదించింది పాత ఒప్పందం ప్రకారం ఒరిస్సా నీటిని వదలలో నీటిని ఇతఎగువ రాష్ట్రాలు కోరలేదు అలు ఆ ఒప్పందం ఖరీదు కాలం కాటడానికి చెల్లదని ఒరిస్సా చెప్పుతూ వచ్చింది అయినా మనకు 150 వేల కి వా విద్యుచ్ఛక్తి లభిస్తుంది కదా అని మన హక్కులు వదులుకోవడానికి అంగీకరించాను మన దురదృష్టం మూలాన ఒరిస్సా తన వైఖరిని మార్చుకుని, తమ ప్రాంతి లో ఖరీమెలబన్ డాం నిర్మించాలనికోరింది 1959 ఒప్పందంప్రకారం ఒకవాడ (ఆంధ్ర) బలిమెల (ఒరిస్సా) ఈ రెండిట్లో ఎక్కడ డాం నిర్మాణం చాలకగా ఉపయోగపడో అక్కడ జరిపిందడానికి వప్పుకోవాలని వున్నది ఏ దృష్టితో చూసినా గంటివాడ తిరిగి రెండోస్థానంలో నిర్మించవచ్చు కు 2 కోట్ల కలిసివస్తుంది ఒప్పందానికి ఒరిస్సా నిలబడితే గంటివాడకు అమోదం తెలపాలి ఆగస్టు 11-18 న్యూ ఢిల్లీలో పంటాసు అక్కడ ఒరిస్సా ముఖ్యమంత్రితో మాట్లాడుతాను ఆయనను ఒప్పి చగలనని ఆశిస్తాను"

